www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
సిరి
People's Voice వార్తపత్రిక
గురువారం
09-07-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 180
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 4

# రామాయంపేట 'వై' జంక్షన్‌కు తక్షణమే ఫ్లైఓవర్ నిర్మించాలి

- 30 మంది ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వానికి చలనం లేదు
- స్పందించకపోతే రోడ్ల దిగ్బంధం తప్పదు
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి




4




# ముత్తంగిలో నల్లమట్టి దందా!

## అనుమతుల పేర యథేచ్ఛగా తవ్వకాలు

- ముత్తంగి చెరువును మింగుతున్న ఘనులు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- కోట్లు పెట్టి టెండర్లు.. టిప్పర్ల కింద రోడ్లు విలవిల
- ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరేనా?
- రవాణా శాఖ కళ్ళముందే నల్ల మట్టి టిప్పర్ల జోరు
- ఇరిగేషన్ నిద్ర... మైనింగ్ గప్‌చుప్
- జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే రవాణాకు బ్రేక్ ?
- నల్ల మాట్టి మాపియాకు ఇరిగేషన్ దాసోహం

3

పటాన్‌చెరు మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూములు, స్థానిక చెరువు శిఖం భూముల నుంచి నల్లమట్టిని యథేచ్ఛగా తరలిస్తూ కోట్ల రూపాయల వ్యాపారానికి తెరలేపారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టిని పట్టణ ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు, వాణిజ్య నిర్మాణా లకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నా.. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముత్తంగి చెరువు నుండి తరలిస్తున్న నల్లమట్టికి మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఒక్కో టిప్పర్ కు రూ. 10-15 వేల వరకు ధర పలుకుతుండడంతో రోజుకు లక్షల రూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

-(నిఘా విభాగం-సిరిన్యూస్)



2

# రైతు డిస్కాం పేరుతో కాంగ్రెస్ కుట్రలు

## రైతులకు 24 గంటల విద్యుత్ గోవింద

- బస్వవేశ్వర-సంగమేశ్వర కోసం పాదయాత్ర చేస్తా
- సింగూరు ప్రాజెక్టులోని 40వేల ఎకరాలకు క్రాఫ్ హాలీడే
- ఎస్ఐఆర్‌పై బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి
- అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్‌రావు

జోగిపేట, జూలై 08, (సిరి న్యూస్): రైతు డిస్కాం పేరుతో రాబోయే రోజుల్లో రైతులకు 24 గంటల విద్యుత్‌తో గోవింద...గోవింద అంటూ బీఆర్ఎస్ ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్‌రావు ఎద్దేవ చేసారు. బుధవారం అందోలులోని లక్ష్మినర్సింహ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లేవల్ ఏజేంట్‌లకు ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షత వహించారు. గతంలో రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలో రెండు డిస్కాంలు మాత్రమే ఉండేవని, ఎస్‌పీడీసీఎల్‌లో మన ప్రాంతం వచ్చేదని, అప్పులు తేవడానికి రైతు డిస్కాంను తీసుకువస్తు న్నారని, కేవలం సోలార్ వల్లనే విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రైతులకు అందజేస్తారని, అంటే కేవలం 7,8 గంటలు మాత్రమే భవిష్యత్తులో విద్యుత్ సరఫరా అవుతుందని మాజీ మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజాసంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తే...కాంగ్రెస్ ప్రజా పాలనలో పథకాలను స్కామ్‌లు చేస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు.



# రైతు డిస్కాం పేరుతో కాంగ్రెస్ కుట్రలు

- రైతులకు 24 గంటల విద్యుత్ గోవింద
- బస్వవేశ్వర-సంగమేశ్వర కోసం పాదయాత్ర చేస్తా
- సింగూరు ప్రాజెక్టులోని 40వేల ఎకరాలకు క్రాఫ్ హాలీడే
- ఎస్ఐఆర్‌పై బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలి
- అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్‌రావు





జోగిపేట, జూలై 08, (సిరి న్యూస్): రైతు డిస్కాం పేరుతో రాబోయే రోజుల్లో రైతులకు 24 గంటల విద్యుతో గోవింద...గోవింద అంటూ బీఆర్ఎస్ ఎల్‌పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్‌రావు ఎద్దేవ చేసారు. బుధవారం అందోలులోని లక్ష్మినర్సింహ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లేవల్ ఏజెంట్‌లకు ఎస్ఐఆర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షత వహించారు. గతంలో రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలో రెండు డిస్కాంలు మాత్రమే ఉండేవని, ఎస్‌పీడీసీఎల్‌లో మన ప్రాంతం వచ్చేదని, అప్పులు తేవడానికి రైతు డిస్కాంను తీసుకువస్తున్నారని, కేవలం సోలార్ వల్లనే విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రైతులకు అందజేస్తారని, అంటే కేవలం 7,8 గంటలు మాత్రమే భవిష్యత్తులో విద్యుత్ సరఫరా అవుతుందని మాజీ మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజాసంక్షేమం కోసం పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తే...కాంగ్రెస్ ప్రజా పాలనలో పథకాలను స్కామ్‌లు చేస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు.

### బీఆర్ఎస్ ఓట్లు తొలగించేందుకు బీజేపీ, కాంగ్రేస్ కుట్ర

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బీఆర్ఎస్ పార్టీకి చెందిన వాళ్ల ఓట్లను తొలగించేందుకు కుట్రలను చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును పొందాలంటే ఎస్ఐఆర్ ఫామ్‌లను తప్పనిసరిగా నింపేలా బీఎల్ఏలు శ్రమించాలని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తయిన తర్వాత పార్టీ సభ్యత్వ నమోదు ఉంటుందని ఆయన తెలిపారు. చదువుకోని వారు చాలా మంది ఉంటారని, వారి ఫారములను స్వయంగా నింపి బీఎల్ఓలకు అందజేయాలన్నారు.

### 19వేల కోట్ల రైతు బంధు ఎగ్గొట్టిని ప్రభుత్వం

రైతులకు మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలని చెప్పిన రెవంత్‌రెడ్డి గడిచిన రెండున్నర ఏండ్ల పాలనలో రూ.19 వేల కోట్లను ఎగ్గొట్టారని ఆయన విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వకుండా, వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. గొర్రెలు, చేపల పంపిణీ ఊసేలేదని, దళిత బంధు రూ.12 లక్షలు ఏమైందని ఆయన ప్రశ్నించారు. బీసీ, ఎస్‌సీ, ఎస్‌టీ కార్పోరేషన్‌ల ద్వారా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. గురుకులాలు, విద్యుత్, బొగ్గు, సివిల్ సప్లయ్‌లతో పాటు ఇతరత్రా సంస్థలలో అనేక స్కామ్‌లు జరగాయన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని మాటా తప్పి ఇందిరమ్మ పరువు తీస్తున్నారని, ఈ పథకానికి రేవంత్ ఆత్మీయ భరోసాగా మార్చుకుంటే బాగుంటుందని ఆయన ఎద్దేవా చేశారు. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని వివిధ సందర్భాలలో రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాల దేవతల మీద ప్రమాణం చేసి మాట తప్పి రైతులను నిలువునా మోసం చేశారన్నారు. కల్యాణ లక్ష్మి డబ్బులు పెళ్లి జరిగిన నెలలోపు రావాల్సి ఉండగా, వారికి పిల్లలు పుట్టాక వస్తున్నాయన్నారు. సకాలంలో సరిపడ యూరియా ఇవ్వడం లేదని, రైతు పంటలకు భీమాను కల్పిస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారే తప్ప ఇప్పటికి అమలు చేయలేదన్నారు. ఢిల్లీకి కట్టల బ్యాగులు మోయడం తప్ప మరోపని రెవంత్‌రెడ్డికి లేదన్నారు.

### బస్వవేశ్వర-సంగమేశ్వర ప్రాజెక్టు సాధన కోసం పాదయాత్ర

బస్వవేశ్వర-సంగమేశ్వర ప్రాజెక్టు సాధన కోసం త్వరలో పాదయాత్రను చేపట్టేందుకు సిద్దంగా ఉన్నానని, నావెంట నడిచే వాళ్లు సిద్దంగా ఉండాలని హరీష్‌రావు అన్నారు. సింగూరు కాలువల ద్వారా ప్రస్తుతం అందోలు, పుల్కల్ మండలాలకు 40 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, బస్వవేశ్వర-సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే అందోలు నియోజకవర్గంలో 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. నారాయణఖేడ్‌లోని బోరంచ అమ్మవారి నుంచి జహీరాబాద్‌లోని రే జింతల్‌లో సిద్దివినాయక అలయంలో పూజలు చేసి కాంగ్రేసోళ్లకు జ్ఞానోదయం కలగాలని మొక్కుదామన్నారు. బస్వవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టు పనులను ప్రారంభించే లా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొద్దామన్నారు. సింగూరు ప్రాజెక్టు మరమ్మత్తులు నత్తనడకన సాగుతున్నాయని, ఈ సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎస్‌సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జీ బాలమల్లు, నియోజకవర్గ ఇంచార్జీ పట్నం మాణిక్యం, జిల్లా నాయకులు నరహరిరెడ్డి, కాసాల బుచ్చిరెడ్డి, పి.నారాయణ, మనోహర్‌గౌడ్, శివశేఖర్, భవానీ నాగరత్నం గౌడ్, విజయ్ కుమార్, రామాగౌడ్, మీనాక్షి సాయికుమార్, లింగాగౌడ్, సంజీవయ్య, వీరభద్రరావు, భక్తుల వీరప్ప, వీరారెడ్డి, మహేష్ యాదవ్, జిన్నా విజయ్, పింటూ, ఇమ్రాన్, వెంకటేశం, శైలజ, ప్రవీణ్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ముత్తంగిలో నల్లమట్టి దందా!



పటాన్‌చెరు మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రభుత్వ భూములు, స్థానిక చెరువు శిఖం భూముల నుంచి నల్లమట్టిని యథేచ్ఛగా తరలిస్తూ కోట్ల రూపాయల వ్యాపారానికి తెరలేపారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టిని పట్టణ ప్రాంతాల్లోని రియల్ ఎస్టేట్ వెంచర్లకు, వాణిజ్య నిర్మాణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నా.. సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముత్తంగి చెరువు నుండి తరలిస్తున్న నల్ల మట్టికి మార్కెట్లో విపరీతమైన డిమాండ్ ఉంది. ఒక్కో టిప్పర్ కు రూ.10-15 వేల వరకు ధర పలుకుతుండడంతో రోజుకు లక్షల రూపాయల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది.

-(నిఘా విభాగం-సిరిన్యూస్):

## అనుమతుల పేర యథేచ్ఛగా తవ్వకాలు

- ముత్తంగి చెరువును మింగుతున్న ఘనులు
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- కోట్లు పెట్టి టెండర్లు.. టిప్పర్ల కింద రోడ్లు విలవిల
- ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరేనా?
- రవాణా శాఖ కళ్ళముందే నల్ల మట్టి టిప్పర్ల జోరు
- ఇరిగేషన్ నిద్ర... మైనింగ్ గప్‌చుప్
- జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే రవాణాకు బ్రేక్?
- నల్ల మాట్టి మాపియాకు ఇరిగేషన్ దాసోహం

## అధికారుల 'మామూళ్ల' నిర్లక్ష్యం?

ఈ అక్రమ రవాణాపై స్థానిక ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు రెవెన్యూ, మైనింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. విజిలెన్స్, ఆర్టీఏ అధికారులు అప్పుడప్పుడు నామమాత్రపు తనిఖీలు చేసి జరిమానాలతో సరిపెడుతున్నారే తప్ప.. ఈ దందాను పూర్తిగా అరికట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. మట్టి మాఫియా నుంచి అధికారులకు భారీగా నెలవారీ మామూళ్లు అందుతున్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. పొలిటికల్ లీడర్ల అండదండలు ఉండటంతోనే ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు.

## నిద్రావస్థలో మైనింగ్, ఇరిగేషన్ శాఖలు..

చెరువుల్లో మట్టి తీయడానికి అసలు మైనింగ్ శాఖ పర్మిషన్ ఉందా? ఇరిగేషన్ అధికారులు ఏం చేస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే మట్టి మాఫియా జోరుకు అడ్డుకట్ట వేయడం లేదు. రాత్రి, పగలు తేడా లేకుండా అడ్డగోలుగా ఓవర్ లోడ్‌తో నడుస్తున్న టిప్పర్లు రోడ్లపై ఇష్టారాజ్యంగా వీర విహారం చేస్తున్నాయి. వీటి ఓవర్ స్పీడ్ ధాటికి టూ వీలర్, ఫోర్ వీలర్ వాహనదారులు నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నా అధికారులు కనీసం కనికరించడం లేదని వాహనదారులు వాపోతున్నారు.

## కోట్ల రూపాయల ప్రజాధనం మట్టి పాలు...

కోట్లు పెట్టి టెండర్లు వేసి నిర్మించిన కొత్త రోడ్లు ఈ భారీ టిప్పర్ల రాకపోకల వల్ల పూర్తిగా ధ్వంసమై కుంగిపోతున్నాయి. మాఫియా లాభాల కోసం ప్రజాధనం నట్టేట ముంచుతోంది. అసలే వర్షాలు లేక కరువు ముంచుకొస్తుంది. ఇలాంటి తరుణంలో చెరువులోని మట్టిని పరిమితికి మించి తోడేయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా కనుమరుగవుతున్నాయి. దీనివల్ల ముత్తంగి ఇస్నాపూర్ తదితర కాలనీలు భవిష్యత్తులో తీవ్ర నీటి కష్టాలు ఎదుర్కొనే ప్రమాదం పొంచి ఉంది.

## కలెక్టర్ స్పందిస్తేనే న్యాయం.

ఈ నల్ల మట్టి దందా వెనుక అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు కీలక రాజకీయ నాయకుల హస్తం ఉందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వారి మద్దతు వల్లే మాఫియాకు కొండంత బలం చేకూరింది. కింది స్థాయి అధికారులు మత్తులో తూగుతూ అటువైపు కన్నెత్తి చూసే నాథుడే కరువైనందున ఈ అక్రమ రవాణాపై జిల్లా కలెక్టర్ స్వయంగా స్పందించి కఠిన చర్యలు తీసుకుంటేనే తప్ప ముత్తంగి చెరువుకు స్థానిక కాలనీవాసులకు రక్షణ ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. ఇలావుండగా ఇదే విషయాన్ని ఇరిగేషన్ అధికారులను వివరణ కోరగా కలెక్టర్ నుండి అనుమతులు ఉన్నాయని చెప్పడం గమనార్హం.

## ఇటుక బట్టీలకు క్యూ కట్టిన టిప్పర్లు

ఈ నల్ల మట్టిని తరలించడానికి వందలాది టిప్పర్లు ముత్తంగి చెరువు వద్ద నిత్యం క్యూ కడుతున్నాయి. ఇక్కడి నుండి యదేచ్ఛగా ఇంద్రేశం, ఐనోల్, కంజర్ల, గడ్డపోతారం, వావిలాల, బొంతపల్లి, దుండిగల్ ఇటుక బట్టీలకు మట్టిని అక్రమంగా తరలిస్తూ మాఫియా జేబులు నింపుకుంటోంది. కూత వేటు దూరంలో రెవెన్యూ, పోలీస్ స్టేషన్, ఆర్టీవో కార్యాలయం ఉన్నప్పటికీ వారి కళ్ళముందే వందలాది టిప్పర్లు నడుస్తున్నా ఎవరు కూడా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.








# రామాయంపేట 'వై' జంక్షన్‌కు తక్షణమే ఫ్లైఓవర్ నిర్మించాలి

- **30 మంది ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వానికి చలనం లేదు**
- **స్పందించకపోతే రోడ్ల దిగ్బంధం తప్పదు**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి**

**రామాయంపేట, జూలై 8 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని జాతీయ రహదారి-44పై హైదరాబాద్ రోడ్డులో ఉన్న 'వై' జంక్షన్‌ను మృత్యుకూడలిగా మారకుండా కాపాడాలంటే తక్షణమే ఫ్లైఓవర్ నిర్మించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రామాయంపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బైపాస్ రహదారి ప్రారంభమైనప్పటి నుంచి వై జంక్షన్ వద్ద వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఇప్పటివరకు సుమారు 30 మంది ప్రాణాలు కోల్పోగా, మరెందరో తీవ్రంగా గాయపడ్డారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రమాదం అనంతరం అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించడం, సమీక్షలు నిర్వహించడం, హామీలు ఇవ్వడం తప్ప శాశ్వత పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. ఇంకెంతమంది అమాయకుల ప్రాణాలు కోల్పోయిన తర్వాత ప్రభుత్వం స్పందిస్తుందని ప్రశ్నించిన ఆమె, జాతీయ రహదారిపై భారీ వాహనాల రాకపోకలు, అధిక వేగంతో ప్రయాణించే వాహనాలు, కూడలి వద్ద సరైన ట్రాఫిక్ నియంత్రణ లేకపోవడం వల్ల ప్రమాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో తాత్కాలిక భద్రతా చర్యలతో పాటు శాశ్వత పరిష్కారంగా ఫ్లైఓవర్ నిర్మించాలని, ప్రమాద హెచ్చరిక బోర్డులు, ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు వేగ నియంత్రణ చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### స్పందించకపోతే ప్రజా ఉద్యమాలు

ఫ్లైఓవర్ నిర్మాణంపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని పద్మా దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమస్యపై త్వరలోనే జిల్లా కలెక్టర్‌తో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులను కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఫ్లైఓవర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోతే ప్రజలను భాగస్వామ్యం చేసుకుని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అవసరమైతే రామాయంపేటలో రోడ్ల దిగ్బంధం చేపట్టి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్లు చౌదరి చరిత, కోక్కు ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, బసనపల్లి రాజు యాదవ్, హస్నుద్దీన్, ఉమామహేశ్వర్, పోల్కం నాగార్జున, మద్దేల రమేష్, ఎస్కే హైమద్, రొయ్యల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

